# కరోనా వైరస్ : తరచుగా అడిగే ప్రశ్నలు

**1. కరోనా వైరస్ అంటే ఏమిటి ?**

కరోనా వైరస్ అనగా శ్వాస సంబంధ వ్యాధులను కలుగజేసే ఒకరకమైన వైరస్. ఈ మధ్యకాలంలో ప్రబలిన కరోనా వైరస్ వ్యాధి - కోవిడ్ -19. చైనా దేశంలోని ఊహాన్ నగరంలో డిసెంబర్ - 2019లో ఈ వ్యాధి ప్రబలి బయటి ప్రపంచానికి తెలిసినది.

**2. కోవిడ్ -19 ఏ విధంగా వ్యాప్తి చెందుతుంది ?**

ఈ వైరస్ మనిషి నుండి మనిషికి తుమ్ములు, దగ్గు, తుంపరల ద్వారా వ్యాపిస్తుంది.
ఈ తుంపరలు ఆ వ్యక్తి యొక్క వస్తువులపై లేదా దుస్తులపై పడతాయి. ఆ వస్తువులను ఆరోగ్యవంతులు ముట్టుకోవడం, కరచాలనం, తాకడం ద్వారా మరియు అదే చేతులతో ముక్కు, నోరు, కళ్ళను తాకడం ద్వారా కోవిడ్ -19 సంక్రమిస్తుంది.

**3. కోవిడ్ -19 యొక్క వ్యాధి లక్షణాలు ఏమిటి ?**

జ్వరం, అలసట, పొడి దగ్గు సాధారణ లక్షణాలు. గొంతు నొప్పి, ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, వంటి నొప్పులు మరియు విరేచనాలు కూడా ఉండవచ్చును. కొంతమందికి వ్యాధి సోకినప్పటికి ఎలాంటి లక్షణాలు కనపడవు. దాదాపు 80% మందికి ఎటువంటి ప్రత్యేక చికిత్స లేకుండానే తగ్గిపోతుంది. వయస్సు మళ్ళినవారు అధిక రక్తపోటు, మధుమేహం మరియు హృదయ సంబంధ వ్యాధులు ఉన్నవారికి ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

**4. కోవిడ్ -19 వ్యాధి గాలి ద్వారా వ్యాపిస్తుందా ?**

అవును, కోవిడ్ -19 వైరస్ ముఖ్యంగా గాలిద్వారా తుంపరల ద్వారా వ్యాపిస్తుంది.

**5. వ్యాధి లక్షణాలు లేని వ్యక్తి నుండి కోవిడ్ -19 వ్యాపిస్తుందా ?**

ఎటువంటి వ్యాధి లక్షణాలు లేని వ్యక్తినుండి కూడా కోవిడ్ -19 వైరస్ వ్యాపించే అవకాశం అతి తక్కువగా ఉంటుంది.

**6. వ్యాధి సోకిన వ్యక్తి మలం నుండి కోవిడ్ -19 వ్యాపిస్తుందా ?**

రోగి యొక్క మలం నుండి కోవిడ్ -19 వైరస్ సంక్రమించే అవకాశం తక్కువ. ప్రపంచ ఆరోగ్య సంస్థ వైరస్ వ్యాప్తి మార్గాలపై పరిశోధనలు చేస్తుంది. భోజనానికి ముందు మరియు టాయిలెట్ వాడిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి.

**7. జంతువుల నుండి మనుషులు కోవిడ్ -19 వైరస్ బారిన పడగలరా ?**

నేటి వరకు జంతువుల నుండి వ్యాపిస్తున్న ఆధారాలు లేవు. అన్ని వేళలలో సరిగా ఉడికించిన ఆహార పదార్థాలను తినడం మంచిది. పచ్చి మాంసం, పచ్చి పాలు తీసుకోకూడదు.

**8. ఇంట్లోని పెంపుడు జంతువులు కోవిడ్ -19 వైరస్‌ను వ్యాప్తి చేస్తాయా ?**

ఇప్పటి వరకు ఎలాంటి ఆధారాలు లేవు. పెంపుడు జంతువులను ముట్టుకున్నప్పుడు ముందు జాగ్రత్తగా చేతులను శుభ్రపరుచుకోవాలి.

**9. వ్యాధి వ్యాప్తిని నిరోధించడానికి, నన్ను నేను రక్షించుకోవడానికి నేనేం చేయాలి ?**

తరచుగా చేతులను శుభ్రపరుచుకోవాలి. సబ్బును లేదా సానటైజర్‌ను వాడాలి. శ్వాసకోశ వ్యాధి లక్షణాలు గల వారికి ఒక మీటర్ దూరంలో ఉండాలి. కళ్ళు, ముక్కు, నోరును చేతులతో తరచుగా తాకవద్దు. శ్వాస సంబంధ వ్యాధులు భాదిస్తున్నప్పుడు వైద్య సలహాలను, సూచనలను పాటించి మిమ్మల్ని మీరు రక్షించుకోండి.

**10. కోవిడ్ -19 వైరస్ వ్యాప్తి చెందుతున్న ప్రాంతాలలో లేదా గడచిన 14 రోజుల ముందు సందర్శించిన వ్యక్తుల రక్షణ చర్యలు ఏమిటి ?**

పైన చెప్పిన అన్ని సూచనలు పాటించాలి. కొద్దిపాటి అనారోగ్య లక్షణాలు ఉన్నప్పుడు ఇంట్లోనే ఉండి విశ్రాంతి తీసుకోవాలి. ఇతరులను కలవరాదు. వ్యాధి తీవ్రమైతే వైద్య సహాయం పొందండి. మీతో కలిసి పని చేసినవారు లేదా ప్రయాణించిన వారు మీకు సహచర్యలు చేసినవారికి జాగ్రత్తలు తెలియజేయండి.

**11. కోవిడ్ -19 వైరస్ గురించి నేను ఆందోళన చెందాలా ?**

ప్రస్తుత పరిస్థితుల గురించి వ్యాధి తీవ్రత గురించి, తగు జాగ్రత్తల గురించి సంబంధిత ప్రజారోగ్య సిబ్బంది ద్వారా మీరు తప్పక తెలుసుకోవాలి. మీరు వ్యాధి వ్యాపిస్తున్న ప్రాంతాలలో నివాసం ఉంటే అన్ని జాగ్రత్తలు పాటించండి. చాలా అరుదుగా మాత్రమే ప్రాణాంతకం కావచ్చు. వృద్దులు ధీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈ వ్యాధికి గురి అయ్యే అవకాశం ఎక్కువ.

**12. తీవ్రమైన అనారోగ్యం పాలయ్యే అవకాశం కలవారు ఎవరు ?**

కోవిడ్ -19 వైరస్ ప్రజలకు ఏవిధంగా ప్రబలుతుందో తెలుసుకునే క్రమంలోనే ఉన్నాము. వృద్ధులు, గతంలో ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, తీవ్ర అనారోగ్యానికి గురి అవుతారు.

**13. నూతన కరోనా వైరస్ వ్యాధి వృద్ధులకు వస్తుందా ? లేదా యువకులు కూడా ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందా ?**

అన్ని వయస్సుల వారికి ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉంది. వృద్ధులు, ఇతర ఆరోగ్య సమస్యలు కల - ఆస్తమా, మదుమేహం, గుండె జబ్బు కలవారు ఈ వ్యాధి వలన తీవ్ర సమస్యలు ఎదుర్కొంటారు.

**14. కోవిడ్ -19 వైరస్ ను ఎలా గుర్తిస్తారు ?**

కోవిడ్ -19 వైరస్‌ను నిర్ధారాంచేందుకు అనుమానితుల నుండి రక్తం, తెమడ మరియు స్రావాలను సేకరించి ల్యాబోరేటరీ పరీక్షల ద్వారా వ్యాపిస్తుంది.

**15. కోవిడ్ -19 వ్యాధిని నివారించేందుకు యాంటిబయోటిక్స్ ప్రభావవంతంగా పనిచేస్తాయా ?**

లేదు. యాంటిబయోటిక్స్ వైరస్‌లపై పని చేయవు. అవి కేవలం బ్యాక్టీరియాలపై పని చేస్తాయి. కోవిడ్ -19 వైరస్ చికిత్సకు ఎలాంటి యాంటిబయోటిక్స్ ఉపయోగించకూడదు.

**16. కోవిడ్ -19 వైరస్‌కు వ్యాక్సిన్, మందులు లేదా చికిత్స ఉందా ?**

ఇప్పటి వరకు లేదు. కోవిడ్ -19 వైరస్‌కు చికిత్సకు వ్యాక్సిన్ కాని, ప్రత్యేకమైన చికిత్స లేదు. కాని వ్యాధి లక్షణాలు తగ్గడానికి చికత్స అందిస్తారు. తీవ్రతను బట్టి ఆసుపత్రిలో చేర్చాలి. తరచుగా చేతులను శుభ్రం చేసుకోవడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు చేతి రుమాలు అడ్డుపెట్టుకోవడం, వ్యక్తికి వ్యక్తికి ఒక మీటరు దూరం ఉండేటట్లు చూడాలి.

**17. కోవిడ్ -19 వైరస్ కూడా ఎస్.ఎ.ఆర్.ఎస్ (సార్స్) లాంటిదేనా ?**

కాదు. కాని కోవిడ్ -19 వైరస్ మరియు సార్స్ వైరస్ ఒకదానికొకటి సంబంధం కలిగి ఉన్నాయి. కాని 2003 సం॥రం తర్వాత సార్స్ వ్యాపించడం లేదు.

**18. నన్ను నేను రక్షించుకునేందుకు మాస్క్ ధరించాలా ?**

శ్వాస సంబంధ లక్షణాలు అనగా దగ్గు, జలుబు లేనివారు మాస్క్ ధరించవలసిన అవసరం లేదు. ప్రభుత్వ సిఫారసు మేరకు కోవిడ్ -19 వైరస్ లక్షణాలు కలవారు తప్పనిసరిగా మాస్క్‌లు ధరించాలి. వ్యాధిగ్రస్థులకు పరిచర్యలు చేసేవారు మాస్క్‌లు ధరించడం తప్పనిసరి. మీకు శ్వాస సంబంధ లక్షణాలు (దగ్గు, తుమ్ములు) కలిగి ఉంటే మాస్క్‌లు ధరించాలి.

**19. మాస్క్‌ను ధరించడం, తొలగించడం మరియు పారవేయడం ఎలా ?**

మాస్క్‌ను ధరించే ముందు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. చిరుగులు, రంధ్రాలు లేని మాస్క్‌ని మెటల్ స్ట్రిప్ పైవైపు ఉండేలా ధరించాలి. మాస్క్‌ని ముఖానికి మెటల్ స్ట్రిప్ ముక్కు ఆకారానికి వచ్చేలా ధరించాలి. క్రింది భాగం నోరు, గదవ భాగం కప్పేలా చూడాలి. వాడిన తర్వాత చెవికి గల ఎలాస్టిక్ లూప్‌ను పట్టుకొని ముఖానికి దూరంగా లాగి తీయాలి. వాడిన వెంటనే మూతగల చెత్త డబ్బాలో వేయాలి. తర్వాత చేతులను శుభ్రంగా కడగాలి.

**20. హ్యాండ్ డ్రయ్యర్స్ నూతన కరోనా వైరస్‌ను చంపడంలో ప్రభావం చూపుతాయా ?**

హ్యాండ్ డ్రయ్యర్స్ కోవిడ్ -19 వైరస్‌ను చంపడంలో ప్రభావం చూపవు. చేతులను తరచుగా ఆల్కహాల్ బేస్డ్ హ్యాండ్ రబ్‌తో కాని సబ్బుతో కాని శుభ్రం చేసుకోవాలి. చేతులను పొడిగా తుడుచుకోవాలి.

**21. అతినీల లోహిత కిరణాలు క్రిమి సంహారక ల్యాంప్ ఈ కోవిడ్ -19 వైరస్‌ను చంపగలవా ?**

కాదు. అతినీల లోహిత కిరణాలను చేతులకు లేదా శరీర ఇతర భాగాలకు ప్రసరింప చేస్తే చర్మానికి మంటలు పుడతాయి.

**22. థర్మల్ స్కానర్‌లు నూతన కరోనా వైరస్‌ను గుర్తించడంలో ఎంతవరకు ప్రభావం చూపుతాయి ?**

థర్మల్ స్కానర్‌లు శరీర ఉష్ణోగ్రతలలో పెరుగుదలను మాత్రమే గుర్తిస్తాయి. కాని కరోనా వైరస్ వ్యాధిని గుర్తించలేవు.

**23. శరీరమంతా ఆల్కహాల్ లేదా క్లోరిన్ చల్లడం వల్ల కరోనా వైరస్‌ను చంపవచ్చా ?**

శరీరమంతా ఆల్కహాల్ లేదా క్లోరిన్‌ను చల్లడం వలన శరీరంలోకి ప్రవేశించిన వైరస్‌ను చంపలేము. ఇలాంటి వాటిని చల్లడం వల్ల బట్టలకు లేదా కళ్ళు, నోరుకు హానికరం.

**24. చైనా నుండి వచ్చిన లేఖ (పోస్ట్) లేదా ప్యాకేజీని తీసుకోవడం సురక్షితమేనా ?**

అవును. ఇది సురక్షితం. చైనా నుండి ప్యాకేజీలను తీసుకునే వ్యక్తులకు ఈ వైరస్ సంక్రమించే ప్రమాదం లేదు. లేఖలు లేదా ప్యాకేజీలు వంటి వస్తువులపై ఈ వైరస్ ఎక్కువకాలం జీవించదని గుర్తించండి.

**25. న్యూమోనియా నిరోధక టీకాలు కోవిడ్ -19 వైరస్ నుండి రక్షిస్తాయా ?**

న్యూమోనియా నిరోధక టీకాలైన న్యూమో కాకల్ వ్యాక్సిన్ లేదా హీమోఫిలస్ ఇన్‌ఫ్లుయేంజా-బి వంటి టీకా వల్ల వైరస్ నుండి రక్షణ పొందలేదు.

**26. సెలైన్ వాటర్‌తో ముక్కును కడగటం ద్వారా కోవిడ్ -19 వైరస్ సంక్రమణని నివారించగలమా ?**

సెలైన్ వాటర్‌తో ముక్కుని కడగటం ద్వారా సంక్రమణని ఆపిన ఆధారాలు లేవు.

**27. వెల్లుల్లి తినడం వల్ల కోవిడ్ -19 వైరస్ సంక్రమను నివారించవచ్చా ?**

లేదు. వెల్లుల్లి ఆరోగ్యకరమైన ఆహారం. ఇది యాంటి మైక్రోబియల్ లక్షణాలను కలిగి ఉంది. కాని కోవిడ్ -19 వైరస్ వ్యాప్తిని ఆపుతున్నట్లు ఆధారాలు లేవు.

**28. నువ్వుల నూనెను పట్టించడం వల్ల కోవిడ్ -19 వైరస్ శరీరంలోకి రాకుండా అడ్డుకుంటుందా ?**

లేదు. అడ్డుకోదు.